ఇల్లందలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఏసీపీ

రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

వర్ధన్నపేట, ఆగస్టు 26: రోడ్డు ప్రమాదాలపై అప్రమత్తంగా ఉంటూ వాహనాలను నడపాలని వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య సూచించారు. మండలంలోని ఇల్లంద గ్రామంలో సోమవారం రోడ్డు ప్రమాదాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారిపై వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వాహనదారులు, డ్రైవర్లు ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించినా భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అన్నారు. వాహనదారులు విధిగా వారి కుటుంబాన్ని దృష్టిలో ఉంచుకొని వాహనాలను నడపాలని సూచించారు. ప్రధానంగా తల్లిదండ్రులు మైనర్లకు ఏమాత్రం వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. వారు ఏదైనా ప్రమాదం చేస్తే సదరు వాహన యజమానిపైనే చర్యలు తీసుకుంటామని అన్నారు. వాహనదారులు విధిగా వాహనాల రిజిస్ట్రేషన్ పేపర్లు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని సూచించారు. సమావేశంలో సీఐ శ్రీనివాసరావు, ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

జశ్వంత్‌ను శాలువాతో సత్కరిస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

బీఆర్ఎస్ కార్యకర్తలకు అండగా నిలుస్తాం

మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

కాశీబుగ్గ, ఆగస్టు 26: బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారికి అండగా నిలుస్తామని మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. సోమవారం 14వ డివిజన్ ఎనుమాములకు చెందిన బీఆర్ఎస్ యూత్ నాయకుడు బొమ్మగాని జశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా వినయ్ భాస్కర్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం జశ్వంత్‌ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో పనిచేసిన వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కేతిరి రాజశేఖర్, బుద్ధె వెంకన్న, రామ్మూర్తి, సారం కల్యాణ్, అజయ్ పాల్గొన్నారు.

సామాజిక పురోగతికి సైన్స్ పునాది

నిట్ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి

నర్సంపేట, ఆగస్టు 26: సైన్స్ సామాజిక పురోగతికి పునాది అవుతుందని ఎన్ ఐటీ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మా రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేటలోని మదర్స్ ల్యాండ్ హైస్కూల్‌లో జన విజ్ఞాన వేదిక వరంగల్ జిల్లా ఐదో మహాసభను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజంలో శాస్త్రీయ దృక్పథం శాస్త్ర ప్రచారం పెంపొందించడం కోసం జన విజ్ఞాన వేదిక గత 36 ఏళ్లుగా కృషి చేస్తున్నదన్నారు. సైన్స్ పరిశోధన ఫలితాలను సామాన్య ప్రజల చెంతకు తీసుకెళ్లడానికి అనేక చైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. మూఢనమ్మకాల నిషేధచట్టాన్ని వెంటనే తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా మోతె ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ సుధాకర్, కోశాధికారిగా ఎం అశోక్, గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ వీఎం జయుడు, పెండెం భాస్కర్, ఉపాధ్యక్షులుగా పాశికంటి రమేశ్, కుమార్ రెడ్డి,బీ శ్రావణ్‌కుమార్, ఏ సుధాకర్‌రెడ్డి, ఏ మాధవి, జ్యోతిలను ఎన్నుకున్నారు.

మాట్లాడుతున్న ప్రొఫెసర్ లక్ష్మారెడ్డి

భయం భయంగా బడికి..

పాఠశాల గదులు శిథిలావస్థకు చేరడంతో భయం గుప్పిల్లో చదువులు సాగుతున్నాయి. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారు. గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్‌లోని బొల్లికుంట జడ్పీ హైస్కూల్ భవనం గదుల పైకప్పు పెచ్చులూడి పడుతున్నాయి. కొత్త భవనం నిర్మించినప్పటికీ అసంపూర్తిగా ఉండడంతో అది అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. పాత భవనంలో ఎలాంటి ప్రమాదం జరగక ముందే ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి కొత్త భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. – భిలావరంగల్, ఆగస్టు 26

బొల్లికుంటలోని జడ్పీ హైస్కూల్

- శిథిలావస్థకు చేరిన సర్కారు పాఠశాల గదులు
- ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల ఆందోళన
- అసంపూర్తిగా బొల్లికుంట జడ్పీ హైస్కూల్ కొత్త భవనం

బొల్లికుంట జడ్పీ స్కూల్ భవనం దయనీయ పరిస్థితిలో ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో తడిసి తరగతి గదితోపాటు ల్యాబ్ రూం పెచ్చులూడి పడ్డాయి. అప్పుడు విద్యార్థులు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. భవనం ఎప్పుడు కూలుతుందో తెలియక ఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు. పాఠశాలలో 80 మంది విద్యార్థులు ఉండగా పది మంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. తరగతి గదిలో రూ.లక్షలు విలువ చేసే డిజిటల్ బోర్డుల ఏర్పాటుకు వీలు లేక పోయింది. ఫలితంగా అవి నిరుపయోగంగా మారాయి. సైన్స్ ల్యాబ్‌కు సంబంధించిన పరికరాలు ఉన్నా అవి పెట్టేందుకు సరైన గది లేకపోవడంతో వాటిని కబోర్డులో పెట్టాల్సిన దుస్థితి నెలకొంది. కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ నిర్వహణకు ప్రత్యేక గదులు లేకపోవడంతో వీటిని కూడా కబోర్డులలో భద్రపరిచారు.

పెచ్చులూడుతున్న స్లాబ్

అసంపూర్తిగా నూతన భవనం

పాఠశాల నూతన భవనానికి బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.21లక్షలు మంజూరు చేయగా ఆరు గదులు నిర్మించారు. ఫ్లోరింగ్, విద్యుత్ కనెక్షన్ పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రస్తుతం ఆ భవనాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో గొర్రెలు, పశువులను కట్టేస్తున్నారు. అసాంఘిక శక్తులకు అడ్డాగా మారింది. కొత్త భవనంలో పగిలిన మద్యం సీసాలు, తాగి పడేసిన సిగరెట్లు కనిపిస్తున్నాయి. బయట గడ్డి, పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగాయి. అసంపూర్తిగా ఉన్న స్కూల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

శిథిలావస్థలో బొల్లికుంట జడ్పీ హైస్కూల్ పాత భవనం

నిరుపయోగంగా ఉన్న నూతన భవనం

కొత్త భవనంలో మద్యం సీసాల ముక్కలు, సిగరెట్ పీకలు

మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ మృతిపై దిగ్భ్రాంతి

కన్నీటి వీడ్కోలు పలికిన ప్రజా ప్రతినిధులు, ప్రజలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 26: వరంగల్ 23వ డివిజన్ మాజీ కార్పొరేటర్, సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు, కుడా మాజీ డైరెక్టర్ యెలగం శ్రీనివాస్ (55) ఆకస్మిక మృతిపై స్థానికులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కొత్తవాడలోని ఇంటి వద్ద ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఆయనకు గుండెపోటు రావడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలిస్తుండగా చనిపోయారు. నిన్నమొన్నటి వరకు తమతో కలుపుగోలుగా ఉంటూ సేవలందించే నాయకుడు ప్రాణాలు కోల్పోవడాన్ని స్థానికులు జీర్ణించుకోలేకపోయారు. ప్రజాప్రతినిధులు, పలు పార్టీల నాయకులు చేరుకుని మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. శ్రీనివాస్‌కు నివాళులర్పించినవారిలో మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, నగర మేయర్ గుండు సుధారాణి, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు బస్వరాజు కుమారస్వామి, సురేశ్‌కుమార్ జోషీ, గుండేటి నరేంద్ర కుమార్, బోగి సురేశ్, కావటి కవిత, మాజీ కార్పొరేటర్ యెంబాడి రవీందర్, యెలగం లీలావతీసత్యనారాయణ, పద్మశాలీ సంఘం ప్రతినిధులు చిప్ప వెంకటేశ్వర్లు, మదనయ్య, కూరపాటి సంపత్, అడిగొప్పుల సంపత్, దువ్వల రాజేందర్, మండల శంకర్, కటకం విజయ్‌కుమార్, హరికృష్ణ పటేల్ ఉన్నారు.

శ్రీనివాస్ అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, (ఇన్‌సెట్‌లో) శ్రీనివాస్(ఫైల్)

కాశీవిశ్వేశ్వరుడికి అభిషేకం

కాశీబుగ్గ/కరీమాబాద్, ఆగస్టు26: నగరంలోని కాశీబుగ్గలో ప్రసిద్ధి గాంచిన శ్రీకాశీవిశ్వేశ్వరస్వామికి శ్రావణమాసం చివరి సోమవారాన్ని పురస్కరించుకొని 9కిలోల నెయ్యితో అభిషేకం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామికి రుద్రాభిషేకం, అర్చనలు, 75 కిలోలతో అన్నపూజ నిర్వహించారు. కార్యక్రమంలో నాగమళ్ల పంచాక్షరయ్య, పోషాలు, కూరపాటి రోజా, గంజి పున్నంచందర్, దేవాలయ అభి వృద్ధి కమిటీ అధ్యక్షులు, కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్, ఓరుగంటి కొమురయ్య, బోడ కుంట్ల వైకుంఠం, ముచ్చర్ల ప్రభాకర్, పాశికంటి రమేశ్, మామిడి ఈశ్వరయ్య, బొమ్మగాని కృష్ణ మూర్తి పాల్గొన్నారు. అదేవిధంగా కరీమాబాద్‌లోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవస్థానం(బొమ్మలగుడిలో) అర్చకులు కాపర్తి శంకర్‌శర్మ ఆధ్వర్యంలో మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రతి రోజూ ప్రత్యేక పూజలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

నెయ్యితో కాశీవిశ్వేశ్వరుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

పూజలు చేస్తున్న పూజారి శంకర్ శర్మ, భక్తులు

29న జిల్లా స్థాయి క్రీడా పోటీలు

కాశీబుగ్గ, ఆగస్టు26: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాశీబుగ్గ ఓసిటీ స్టేడియంలో మంగళవారం జిల్లాస్థాయి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు డీఎస్‌డీవో సత్యవాణి ఒక ప్రకటనలో తెలిపారు. కబడ్డీ, రెజ్లింగ్, జూడో, క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 29న ఉదయం 9.30 గంటలకు వెంకట్రామ జంక్షన్ నుంచి ఓసిటీ స్టేడియం వరకు ర్యాలీ నిర్వహించి క్రీడా పోటీలు నిర్వహి స్తామని, అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తామని తెలిపారు. ఇప్పటికే ఉద్యోగులకు నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో గెలుపొందిన వారికి కూడా బహుమతులు అందిస్తామని తెలిపారు.

'లిటరరీ జర్నీ ఎంతో స్ఫూర్తినిచ్చింది'

నర్సంపేట, ఆగస్టు 26: ఒంగోలు నుంచి లీడ్ లైబ్రరీ వరకు సాగిన జర్నీ ఎంతోస్ఫూర్తినిచ్చిందని జానుడి లిటరరీ సంస్థ డైరెక్టర్లు నూకతోటి రవికుమార్, ప్రభాకర్‌రావు, అజయ్ అన్నారు. ఒంగోలు కేంద్రంగా జానుడి లిటరరీ సెంటర్‌ను నిర్వహిస్తున్న రవికుమార్ ఆధ్వర్యంలో వారు 400 కిలోమీటర్లు ప్రయాణించి సోమవారం నర్సంపేటలోని లీడ్ లైబ్రరీని సందర్శించినట్లు తెలిపారు. తమ సొంత ఇంటిని లీడ్ లైబ్రరీ కోసం కేటాయించిన రవికుమార్ దంపతులను లిటరరీ సంస్థ వారు అభినందించారు.

నిజాయితీని చాటుకున్న ఆటోడ్రైవర్

గిర్మాజీపేట, ఆగస్టు 26: తన ఆటోలో ప్రయాణికురాలు మరిచిపోయిన హ్యాండ్‌బ్యాగును డ్రైవర్ కిరణ్ ఇంతెజార్‌గంజ్ పోలీసులకు అప్పగించి నిజాయితీని చాటుకున్నారు. సీఐ మచ్చ శివకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కాశీబుగ్గ శివాలయం వద్ద మహిళ సోమవారం తన కుటుంబసభ్యులతో కలిసి ఆటోలో ప్రయాణించి హనుమకొండ పెట్రోల్‌బంక్ దగ్గర తన హ్యాండ్‌బ్యాగును మరిచి దిగిపోయింది. ఆటోడ్రైవర్ కిరణ్ గమనించి బ్యాగును తెరిచి చూడగా, అందులో మూడు తులాల బంగారు ఆభరణా లు, మూడు జతల చెవి కమ్మలు, రూ. 17,500 నగదు ఉండగా వెంటనే ఇంతెజార్‌గంజ్ పోలీసులకు అప్పగించారు. మహిళను గుర్తించి వస్తువులు అప్పగిస్తామని సీఐ తెలిపారు. కాగా నిజాయితీని చాటు కున్న ఆటోడ్రైవర్‌ను సీఐతోపాటు ఎస్సైలు వెంకన్న, రాజు అభినందించారు.

మృతుడి కుటుంబానికి ఓదార్పు

గిర్మాజీపేట, ఆగస్టు 26: నగరంలోని 33వ డివిజన్ పెరుకవాడకు చెందిన ఆడెపు ఉపేందర్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. ఉపేందర్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సప్తధామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో చిన్నారులు

సప్తధామంలో కృష్ణాష్టమి వేడుకలు

పోచమ్మమైదాన్, ఆగస్టు 26: వరంగల్ ములుగు రోడ్డులోని సప్తధామంలో శివానందగురు కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఉట్టి కొట్టే పోటీలు నిర్వహించారు. అలాగే రాధా కృష్ణుడు, గోపికల వేషధారణ అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం లాయక్ అహ్మద్ శిష్య బృందం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడి పాటల కచేరిని ఏర్పాటు చేశారు.

బాధిత కుటుంబానికి చేయూత

నర్సంపేట రూరల్, ఆగస్టు 26: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన కుటుంబానికి దాతలు చేయూతనందించారు. మండలంలోని మాధన్నపేట గ్రామానికి చెందిన గొర్రె శారద ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూర్తిగా దగ్ధం కాగా, సోమవారం బాధిత కుటుంబాన్ని లెక్చరర్ మల్లేశ్‌తో పాటు పలువురు గ్రామ పెద్దలు, యువకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆ కుటుంబానికి 25 కిలోల బియ్యం, 10 జతల బట్టలు, ఇతర కిరాణా వస్తువులను అందజేశారు.

బియ్యం, బట్టలు, కిరాణా సరుకులు అందజేస్తున్న దాతలు

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా

గీసుగొండ, ఆగస్టు 26: గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ కట్టమల్లన్న ఆలయాన్ని సోమవారం ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి సందర్శించారు. అర్చకులు స్వాగతం పలికి సత్కరించారు. ఆలయ ప్రాంగణంలో మొక్క నాటి నీళ్లు పోశారు. అనంతరం మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులను మంజూరయ్యేలా చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఈవో నాగేశ్వర్‌రావు, స్థానిక నాయకులు కొమురారెడ్డి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

కట్టమల్లన్న ఆలయ ప్రాంగణంలో మొక్కనాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే

విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు

కరీమాబాద్, ఆగస్టు 26: ఫోర్టు రోడ్డులోని శ్రీ శివశక్తి వినాయక మందిరంలో శ్రీ గణపతి శివలింగ నందీశ్వర సహిత పార్వతీ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అచ్చ వినోద్‌కుమార్ మాట్లాడుతూ మూడు రోజుల పాటు కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. విజయవంతం చేయాలని కోరారు. కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పూజల్లో పాల్గొన్న భక్తులు

'భగీరథ' పైపులైన్‌కు మరమ్మతులు

కరీమాబాద్, ఆగస్టు 26: నగరంలోని ఉర్సు చెట్లవారిగడ్డ వద్ద మిషన్ భగీరథ పైపులైన్ పగలడంతో సిబ్బంది మరమ్మతులు చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మరుపల్ల రవి సోమవారం పనులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పైపులైన్ పగలడంతో డివిజన్‌లోని పలు కాలనీలకు నీటి సరఫరా కావడం లేదన్నారు. ప్రతి రోజూ ప్రజలకు మంచి నీరు అందేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవి

అమరవీరుల స్తూపం వద్ద నిరసన తెలుపుతున్న జర్నలిస్టులు

మహిళా జర్నలిస్టుపై దాడికి నిరసన

నర్సంపేట, ఆగస్టు 26: కొండారెడ్డిపల్లిలో మహిళా జర్నలిస్టుపై జరిగిన దాడికి నిరసనగా సోమవారం నర్సంపేటలోని అమరవీరులు స్తూపం వద్ద నిరసన తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గొడిశాల సదానందం, కిరణ్, జగదీష్, వేణు, స్వామి, శ్రీనివాస్, నరేందర్, మోహన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

గిర్మాజీపేట, ఆగస్టు 26: చికిత్స పొందుతూ మహిళ మృతి చెందినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ శివకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాశీబుగ్గకు చెందిన రూసపల్లి విజయ(42)కు 28 ఏండ్ల క్రితం చేరాలుతో వివాహం కాగా, వారికి ఇద్దరు పిల్లలున్నారు. చేరాలు ఏ పని చేయకుండా ఇంట్లో ఉండడంతో తరచూ భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతుండేవి. ఈ క్రమంలో ఈ నెల 19వ తేదీన గొడవ జరగడంతో మనస్తాపం చెందిన విజయ ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డి మందు తాగింది. గమనించిన కుటుంబసభ్యులు వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. విజయ అన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పాలకుల అండతోనే భూ ఆక్రమణలు

- భూపోరాటాలతోనే పేదలకు న్యాయం
- బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్

వరంగల్ చౌరస్తా, ఆగస్టు 26: పేదలకు దక్కాల్సిన భూములు పాలకుల కనుసన్నల్లోనే ఆక్రమణలకు గురవుతున్నాయని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్) రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్ అన్నారు. సోమవారం ఓంకార్ భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా సదస్సుకు జిల్లా కన్వీనర్ నర్ర ప్రతాప్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నాడు నైజాం రజాకార్ల నుంచి పోరాటాల ద్వారానే పేదలకు భూము లు అందాయని అన్నారు. నేడు స్వరాష్ట్రంలో భూమి కోసం పోరాటాలు చేయాల్సి రావడం సిగ్గుచేటన్నారు. ఎన్నికలు రాగానే ఉచిత పథకాలు అని ప్రవేశపెట్టి జీవనాధారంగా నిలవాల్సిన భూమి, ఉపాధి, విద్య, వైద్యాన్ని పేదలకు దూరం చేస్తున్నారని అన్నారు. భూహక్కులు సాధించుకోవడానికి బడుగు, బలహీన వర్గాలు ఏకమై పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలని అన్నారు. ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, పొలిట్ బ్యూరో సభ్యులు పల్లెపు ఉపేందర్‌రెడ్డి, కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేశ్, హనుమకొండ, ములుగు జిల్లా కార్యదర్శులు హంసారెడ్డి, గుండెబోయిన చంద్ర య్య, ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలోని బీఎల్ఎఫ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్ల సూర్యప్రకాశ్

కివీ పాఠశాలలో శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారులు

ఉట్టి కొట్టిస్తున్న 'న్యూ కౌటిల్యాస్' ప్రిన్సిపాల్ శ్రీధర్

శ్రీకృష్ణుడి వేషధారణలో చిన్నారి

కనుల పండువలా కృష్ణాష్టమి

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- పాఠశాలల్లో గోపీ, గోపికల వేషధారణలతో అలరించిన చిన్నారులు
- ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

కరీమాబాద్/నర్సంపేట/నర్సంపేటరూరల్/ చెన్నారావుపేట/ సంగెం/ గిర్మాజీపేట/ నెక్కొండ/ ఖానాపురం/ వర్ధన్నపేట, ఆగస్టు 26: శ్రీకృష్ణాష్టమి వేడుకలు జిల్లాలో కనులపండువలా సాగాయి. కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని ఆకారపు వారి గుడిలోని శ్రీకాశీవిశ్వేశ్వరుడిని ఆలయ ప్రధానార్చకులు లంకా శివకుమార్‌శర్మ–నాగలక్ష్మి దంపతులు భక్తుల సమక్షంలో స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేశారు. స్వామివారిని శ్రీకృష్ణుడిగా అలంకరించారు. నెక్కొండలోని శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో గోమాతకు విశేష పూజలు చేశారు. కృష్ణ అష్టోత్తర శతనామార్చాన చేశారు. పాఠశాలల్లో నిర్వహించిన వేడుకలు అంబరాన్నంటాయి. గోపీ, గోపికల వేషధారణతో చిన్నారులు అలరించారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. ఎస్ఆర్ఆర్‌తోటలోని కివీ, కరీమాబాద్‌లోని న్యూ కౌటిల్యాస్(ఎస్ఏ) పాఠశాలల్లో ప్రిన్సిపాళ్లు దాసి సతీశ్‌మూర్తి, కోడం శ్రీధర్, కరస్పాండెంట్ కోడం సబిత ఆధ్వర్యంలో చిన్నా రులు ఉట్టి కొట్టారు. నర్సంపేటలోని గీతాంజలి, లక్నేపల్లి శివారులోని బాలాజీ టెక్నో, మహేశ్వరం శివారులోని శివానీ, చెన్నారావుపేటలోని సిద్ధార్థ గురుకులం, నల్లబెల్లిలోని శ్రీవిద్యానికేతన్, నెక్కొండలోని గౌతమి విద్యానికేతన్, సంగెం మండలం కాకతీయ, వరగల్‌లోని గోమతి, కెంట్ హైస్కూళ్లలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. వర్ధన్నపేటలో బొడ్రాయి వద్ద పూజల్లో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు పాల్గొన్నారు. యువకులు, యాదవ సంఘం ప్రతినిధులు, ప్రముఖులతో కలిసి ఉట్టికొట్టారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎలేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండలో గోపూజలో పాల్గొన్న భక్తులు

కాశీబుగ్గలో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో చిన్నారులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★ప్రముఖ ఫైనాన్స్ సంస్థ యందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేయుటకు అనుభవం కలిగిన కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను మరియు హన్మకొండ బ్రాంచిలో పనిచేయుటకు అనుభవం కలిగిన Lady Tele Caller కావలెను.
Cell: 8121225656, 8885558638.
NTW-320314

WANTED HOSPITAL STAFF

★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM.
NTW-0418

PLOTS FOR SALE

★వరంగల్ నాయుడు పెట్రోల్‌పంప్, వరంగల్ నుండి ఖమ్మం హైవే రోడ్‌కు దగ్గరలో 248 చ.గ.లు Size: 64x35, 33 ఫీట్ల రోడ్ గల ప్లాట్ అమ్మబడును. సంప్ర: 9676147575
NTW-323349

★HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936.
NTW-000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565